# మనిషినైనాను

రచన :
శ్రీ టి. సూర్యప్రకాశ్.

అది సంధ్యాసమయం. సూర్యుడస్తమించినాడు. దిశలంతటా మసక చీకట్లు క్రమ్మినవి. ఇంతలో నగరంలోని వీధిలైట్లు ఒక్కసారిగా రుగేలుమని ప్రకాశించినవి. ఆ విద్యుత్ కాంతులలో వీధులన్నియు వెండిపూత పూసినట్లు కనులపండువుగా కనబడుచున్నవి. అది 'హీరాలాలు' వీధి. ఆవీధికిరుప్రక్కల అందమైన మేడలు సుందరమైన విద్యుత్కాంతులతో విరాజిల్లుచున్నవి. ఆ మేడల మధ్య ఒక చిన్న ఇల్లు. ఆ ఇంటిలో ఒక కిరోసిన్ లాంపు. సన్నగా దివిటీ క్రింది దీపమువలె వెలుగుచున్నది. అది ఒక బీదల ఇల్లని చెప్పకనే చెప్పుచున్నది. ఆ ఇంట్లో ఒక స్త్రీ 'సీత' యనుపేర 'ప్రసాద' ను కుమారునితో కాపురముంటున్నది. ఆమె వయస్సు సుమారు పాతిక.

ప్రసాదు తండ్రి త్రాగుబోతు. పేరు వైకుంఠము. అతడొక వ్యాపారి. కుంఠానికి నిజంగా త్రాగుడే వైకుంఠమైనది. అతని ప్రవర్తనజూచి తోటి వ్యాపారస్థులు కాస్త దూరంగా వుంచారు. అయినా మన వైకుంఠాన్ని ఆ త్రాగుడు దయ్యం అండ వదలలేదు. భార్య మెడలోని ఆభరణములన్ని అమ్ముకున్నాడు. ఇల్లుకాస్త వేలం వేయించుకున్నాడు. తుదకు భార్యా పిల్లలనుకూడా వదులిపారిపోయాడు. అప్పటికి ప్రసాదుకు పదేండ్లు. పాపం సీతమ్మ మానవతి నీతిగల ఇల్లాలు. ఆమెపై జాలిగల ఆ వీధిలోని దాతలు కొందరామెకు చందాలువేసి ఒక ఉషామిషన్ కొని పెట్టారు. ఇల్లాలైన సీతమ్మ ఒక చిన్న ఇల్లు పదిరూపాయలకు అద్దెకు తీసుకొని ఉంటూ, గుడ్డలుకుట్టి కొడకును చదివించుకొనుచూ, గుండె బరువుతో మొండిగా కాలము గడుపుకొనుచున్నది.

తల్లికి దగిన కొడుకు ప్రసాద్. తాను 4 వ ఫారం చదువుతూ తనకై తల్లిబడే బాధలు చూచి తన నోటి మంచి తనంతో రెండు, మూడు ట్యూషనులను కుదిరించుకొని నెలకొక ఇరువయి రూపాయలు సంపాదించుతూ తల్లికి చేదోడు - వాదోడుగా తోడ్పడుచుండెను. సీతమ్మ తన కొడుకు తెలివితేటలకు, బుద్ధికుశలతకు తనలో తానే ఆనందపడుచుండెడిది.

ఆరు సంవత్సరములు గడచినవి. వైకుంఠము తిరిగి రాలేదని సీతమ్మ ఎంతో చింతపడుచుండెను. కాని స్కూల్ ఫైనల్ కు వచ్చిన ప్రసాదును చూచుకొని సీతమ్మ దుఃఖాన్ని మింగుకొని ధైర్యాన్ని తెచ్చుకొనుచుండెను. పరీక్షలు సమీపించినవి. బోర్డు పరీక్షలు అగుటచే రాత్రింబవళ్ళు నిద్రాహారములు మాని చదువుచున్న ప్రసాదును చూచుకొని సీతమ్మ కలలు గనుచుండెను. 'నా కొడుకు మొదటి తరగతి లో పాస్ కావాలి, బి. ఇ. చదువాలె, పెద్ద ఉద్యోగము రావాలి, నా జన్మ తరియింప జేయాలి' ఇదే ఆమె కోరిక - అందుకై ఆమె పరీక్షల సమయములో తానొంటిపూట భుజించి, తన రెండవపూట భోజన ఖర్చుతో ప్రసాదుకు పాలు, పంచదార, కాఫీపొడి తెచ్చి, రాత్రిళ్ళు కాఫీగాచి కొడుక్కిస్తూ, నిద్రవచ్చినప్పుడల్లా కొడుకు కండ్లు తడిగుడ్డతో తుడుస్తూ రాత్రులంతా కొడుకుతో పాటు తాను నిద్రగాచి కొడుకును చదివించుకొనుచుండెను.

రాత్రి ప్రసాద్ చదువుకొనుచున్నాడు. 12 గంటలు దాటినది. తల్లి నిద్రపోయినది. బైటనుండి తలుపు తట్టిన చప్పుడైనది. ఎవరూ!...ఎవరూ మీరు!...ఎవరండీ! అని ప్రసాదు అరచాడు. సమాధానంలేదు మెల్లగా లాంప్ తీసుకొని తలుపు దగ్గరకు వెళ్ళాడు. తలుపు తెరచాడు. ఎదుట ఒక భయంకరరాకారం చూచి భయపడ్డాడు. అమ్మ!! అని పడిపోయాడు. చేతిలో లాంప్ పడిపోయింది. చిమ్ని పగిలిపోయింది. ఇంతలో సీతమ్మ ఉలిక్కిపడి లేచింది. ఎవరు అని అంది. ఇల్లంతా చీకటి నెమ్మదిగా సీతమ్మ దేవునింట్లో కెళ్ళి

వెలిగే ప్రమిద తెచ్చినది. ఇల్లంతా కలయజూచింది. ద్వారంవద్ద కొడుకు పడుకున్నాడు. వసారాలో వెళ్ళి చూచింది. అక్కడున్న అరుగుపై ఎవరో కూర్చున్నారు. దగ్గరవెళ్ళి చూసి దిగ్భ్రమజెంది మీరా! మీరా! అంటూ పడిపోయింది. తల్లీ కొడుకులు స్పృహతప్పి పడివున్నారు.

పగిలిపోయిన లాంప్‌లోని కిరోసినాయల్ మెల్ల మెల్లగా ప్రసాద్ ప్రక్కక్రిందికి ప్రవహించినది. చల్లదనం తగులగానే స్పృహవచ్చిన ప్రసాదు లోనకు వెళ్ళి మరో ప్రమిదను తెచ్చి ..అమ్మ! అమ్మ! అని అరచాడు...ఆ అరుపు విన్న సీతమ్మ హఠాత్తుగా లేచి కొడుకువద్దకు వెళ్ళి కౌగలించుకొని, ఆయన్ను చూచి భయపడ్డావా! ఆయనే మీ...నాయన...ఆయనను నీ విప్పుడు గుర్తుపట్టలేవు గడ్డం పెంచుకున్నాడు. మైకంలో వికృతంగా వున్నాడు, అని అంటూండగా... వైకుంఠము సీతా! నా...సీతా! అని అరుస్తూ లోనికి పడుతూ, తూలుతూ వస్తూన్నాడు. ప్రసాదు వెళ్ళి పడిబోయే తండ్రిని పట్టుకొని లోనికి తీసుకొచ్చాడు.

తెల్లవారినది. వైకుంఠము మనిషిగా మారినట్లగు పడ్డాడు. నా ప్రసాదు ఎంతటి పెద్దవాడైనాడు. ఎంతటి బుద్ధిమంతుడైనాడు అని ప్రేమతో కౌగిలించుకొని ముద్దెట్టుకొన్నాడు. భర్తవదలిపోయినప్పటినుండి సీతమ్మ బడ్డ కష్టాలను వైకుంఠమునకు పూసగ్రుచ్చినట్టు చెప్పుకొన్నది. కాని వైకుంఠం ముందు అదంతా బూడిదలో పోసిన పన్నీరైనది.


సాయంత్రం దీపాలు వెలిగించారు. వైకుంఠం సీతమ్మను త్రాగటానికి డబ్బులడిగాడు. సీతమ్మ ఈ అలవాటు మంచిదికాదు మానుకొండని భర్తను బ్రతిమాలింది. కాని వైకుంఠం వదలలేదు. భర్త మళ్ళీపోతాడేమో అనే బయంతో అనాటికి కొన్ని దబ్బులిచ్చింది. వైకుంఠానికి అది పరిపాటైంది. ప్రతిరోజూ అదేవరుస. సీతమ్మనుడబ్బులివ్వమనేవాడు. ఈ విధంగా రాత్రింబవళ్ళు రక్తాన్ని ధారపోసి సీతమ్మ సంపాదించిన డబ్బు కాస్తా వైకుంఠము త్రాగుడుకే 'హారతికర్పూరంలా' హరించుకు పోతూంది. మళ్ళీ వారి జీవితం కష్టాలపాలైంది.


ఒకనాడు సీతమ్మ దేవుని దగ్గరకు వెళ్ళి 'స్వామీ! నరసింహా స్వామీ! ఏమిటి పరీక్ష నాకు. దీనదయాళువైన నీకు నాపై దయరాదా తండ్రీ! నా భర్తను త్రాగుడు మాన్పించి, నా పుత్రున్ని విద్యావంతుని గావించు. నన్ను రక్షించు నాయనా! నా యింట్లో శాంతిని గలిగించు దేవా!' అని ప్రార్థించింది. ఆ మాటలు విన్న ప్రసాదు తల్లి మాటల నర్థముచేసుకున్నాడు.

ప్రతిరోజూ రాత్రిళ్ళు ప్రసాద్ వీధిలైట్లు వద్దకువెళ్ళి చదువుకునేవాడు. రోజులు గడుస్తున్నది ప్రసాదు పరీక్షలు సమీపిస్తున్నని. ఇంకా రెండు నెలలేవున్నవి. అకస్మాత్తుగా వైకుంఠానికి గుండెజబ్బు వచ్చింది. సీతమ్మ దుఃఖానికి అంతులేదు. చేతిలో డబ్బులేదు. భర్తను బ్రతికించుకొనడమేలా? కొడుకును చదివించుకోవడమేలా? అని ఆమె మనోవ్యాధిలో కుమిలిపోతుంది. పరిస్థితులర్థం చేసుకున్న ప్రసాదు ట్యూషన్ ఫీజులు రెండు నెలలకి అడ్వాన్సు అడిగి తెచ్చాడు. తండ్రి జబ్బునుగురించి డాక్టరుతో కన్‌సల్ట్ చేశాడు. ఇది 'డెలికేట్ కేస్' మీ నాన్న బ్రతుకడం కష్టము అన్నాడు డాక్టరు. కాని, వైకుంఠము జ్వరములో కూడ త్రాగుడు మానడంలేదు. ప్రతిరోజూ సీతమ్మను బాధించి అంతో, ఇంతో తెప్పించుకొని పుచ్చుకొంటున్నాడు. రానురాను వైకుంఠము గుండె జబ్బ పెరిగి పోతోంది. ప్రసాదు పరీక్ష ఇంకా 25 రోజులే వున్నవి. అవిరామంగా చదువుతున్నాడు. రోజు కొక గంట తండ్రిదగ్గర కూర్చొని, భగవద్గీతా, రామాయణాది గ్రంథాలను చదివి వినిపిస్తుండేవాడు.

ఒకనాడు ఉదయం 6 గంటలకు ప్రసాదు స్నానం చేసి ఇంట్లో అడుగుపెట్టాడు. సీతమ్మ ప్రసాదు! ప్రసాదు!...ప్రసాదు!! అని అరచింది. ఇంటి కిటికీలు గాలికి మూతపడ్డాయి ప్రసాదు గాబరాగా తల్లి వద్దకు పరుగెత్తాడు. సీతమ్మ కొడుకును కౌగలించుకొని... మీ! నాయన పోయారు...రా! అని బావురుమని ఏడ్చింది. అమ్మ! అని ప్రసాదు గావు కేకపెట్టాడు. తల్లీ కొడుకులు శవములు వెంబడి దద్దరిల్ల దుఃఖుస్తున్నారు. ఇరుగు పొరుగు వారొచ్చి ఓదార్చుతున్నారు. 'పాపం సీతమ్మ ఎన్ని కష్టాలు పెట్టాడు వైకుంఠం. ఇల్లాలు గాబట్టి ఇన్ని కష్టాలు భరించుకొంది. ఇంకొకల్లైతేనా...అవి ఎవరికి తోచినట్లు వారంటు పోతున్నారు. వీధివారంతా కలసి వైకుంఠాన్నెలాగో బైటికి పంపారు.

MOTORS TMF PUMPS






OUR RANGE OF PRODUCTS

- Excellant Performance.
- Low Current Consumption.
- Long Life.
- Centrifugal Pumps
- Demestic Pumps
- Monoblock Sets

*MANUFACTURERS*

**TEXESSORIES MANUFACTURERS**

K. R. Puram Road,

GANAPATHY, COIMBATORE-6

ప్రసాదు పరీక్షలింక 15 రోజులేవున్నవి. తల్లి కష్టాలు దీర్చాలని తలంపుతో ధైర్యం దెచ్చుకొని వ్యాదయానికి పుస్తకాలను హత్తుకొని పట్టుదలతో చదువుతున్నాడు ప్రసాదు. వైకుంఠం మీది దుఃఖముతో సగం క్షీణించింది సీతమ్మ. కాని కొడుకును చదివించి, గొప్పవాణ్ణి చేయాలనే దీక్షతో దుఃఖాన్ని దిగమ్రింగుతూ రాత్రింబవళ్లు కుట్టుగడుతూ, కాలము గడుపుతుందామహాతల్లి.

పరీక్షలు ప్రారంభమైనవి. ప్రతిదినము ప్రసాదు తల్లిపెట్టిన ప్రసాదాన్నారగించి తల్లికి నమస్కరించి ఆమె ఆశీర్వాదములు పొంది వెళ్ళి పరీక్షవ్రాసి వచ్చేవాడు. అంతులేని దుఃఖము అపారమైన కష్టముతో క్షీణించి శల్యావశిష్టమైయున్న సీతమ్మకు అప్పుడప్పుడు స్పృహతప్పి పడిపోయేది. ఈ క్లేశ పరిస్థితులలో కూడా ప్రసాదును వేళకు పంపుచుండేను.

ఆఖరిరోజు ప్రసాదు పరీక్షవ్రాసివచ్చాడు. అమ్మా! మా పరీక్షలయినవి. నేను బాగా వ్రాశానమ్మా! ఫస్టుక్లాసులో ప్యాసౌతానమ్మా అని ఆనందంతో తల్లినిగట్టి కౌగలించుకున్నాడు. ఆ తల్లి ఆనందానికి హద్దులేదు కొడుకును గుండెలకు హత్తుకుంది. ఆనందాశ్రువులామె కండ్లనుండి జలజల రాలినవి. వెంటనే దేవుని దగ్గరకు వెళ్ళి మోకరించి మనసులో ఇట్లు మ్రొక్కుకుంది. 'నా కుమారుడు ప్యాసు అయినరోజు వీధిలోకి వచ్చే బిచ్చగాండ్లకు అన్నదానం లేదనకుండా చేస్తాను' ఈ విశాల ప్రపంచంలో ఆమెకు ప్రసాదు తప్ప వేరేలేరు. అతడే ఆమె జీవం ప్రాణం ఆమె ఆశాజ్యోతే అతడు.

రిసల్ట్స్ రోజు వచ్చింది. ప్రసాదు ప్రెస్ కెళ్ళాడు. అతని రాకకై వేచియున్న ఫ్రెండ్స్ ప్రెస్సులో స్వాగతమిచ్చారు. అందరూ అతన్ని చుట్టుముట్టి ముక్తకంఠముతో 'కంగ్రాచులేషన్స్... ప్రసాద్. యూ హ్యావ్ పాస్డ్ ఇన్ ఫస్టుక్లాస్' ఫ్రెండ్స్ అందరికీ థ్యాంక్స్ అని చెప్పాడు ప్రసాదు.



పరుగు పరుగెత్తుతున్నాడు ప్రసాదు ఇంటికి. తల్లికి శుభవార్త అందచేయడానికి - కుమారుని రాకకై గుమ్మంలో ఎదురు చూస్తున్న సీతమ్మ ప్రసాదు చప్పుడు విని కొడుకు ప్యాసయ్యాడనుకుంది. ఎగురేగి బిడ్డనెత్తుకోవాలని వీధిలో కురికింది. పెద్దలారి సీతమ్మ పై నుంచి వెళ్ళిపోయింది. సీతమ్మ ప్రాణాలు పోయాయ్. ప్రసాదు అమ్మా!!! యని కుప్పగా కూలి పోయాడు. పాపం, ప్రసాదు ఒక్కడే మిగిలిపోయడా కుటుంబానికి. తల్లితండ్రులను పోగొట్టుకున్నాడు. వీధిలోని వారొతనికి ఒక చిన్న రూము ప్రీగా ఇచ్చారుంటానికి.

కొన్నాళ్ల పిమ్మట మిత్రుల ప్రోత్సాహము పై యస్. యస్. యల్. సి. సర్టిఫికేట్ తో జాబ్ కోసం బయల్దేరాడు. ఒక ఆఫీసులోని ఆఫీసర్ దగ్గరకు నేరుగా వెళ్ళాడు.

ప్రసాదు: (ఆపీసర్ తో) సర్ ఐ అం వెరీ పూర్ - నాకు తల్లి తండ్రులు లేరు ప్లీజ్ ...గివ్ మి ఎ జాబ్ అని మొరపెట్టుకున్నాడు.

ఆఫీసర్: (విశాల హృదయం కలవాడు. బీదల యెడ కడు ప్రేమగలవాడు) ఏవి నీ మార్కులు...? (మార్కులు చూచి) ఓ ఎస్. యు గాట్ ఎక్సెలెంటు మార్క్స్!

ప్రసాదు: ఆపీసర్ తో తన చరిత్ర పూసగ్రుచ్చినట్లు చెప్పుకున్నాడు.

ఆపీసర్: (తనలో) 'ప్రసాదును నా యింట్లోనే వుంచుకొని, ఒక డిగ్రీకోర్సు చదివించి మంచి ఉద్యోగమివ్వాలని. మరియు అదన్నా కూడా ఇంజినీరింగు' అని అనుకున్నాడు.

(ప్రసాదుతో)...సరే మిస్టర్ ప్రసాదు! పద అన్నాడు.

ఇంతలో ఆపీసర్ కార్ తెచ్చి ఆపాడు. ప్రసాదు థ్యాన్క్స్ సార్ అంటు కుర్చున్నాడు. ఆపిసర్ నేరుగా ఇంటికి తీసుకెళ్ళాడు. ఆపీసరు రాజు కారు ఆపి, ఇంట్లో ప్రవేశించి రాణీ అని పిలిచాడు. రాణి గారు వంటసాల్లోంచి గరిటెబట్టుకొని వచ్చింది. (ప్రసాదును ఎగాదిగా చూచి) ఎవరిది?...ఏమిటిది? అని భర్తనుఉరుముతూ అడిగింది...???

రాజు: 'అఁ...అఁ...అబ్బే! ఏమీ లేదు. ఈ అబ్బాయి ఒక బీదపిల్లవాడు. తల్లిదండ్రులు చనిపోయారట. యస్. యస్. యల్. సి. ఫస్టు క్లాస్ లో ప్యాసయ్యాడు. ఉద్యోగం కోసం వచ్చాడు, పిల్లవాడు చురుకైనవాడు కాబట్టి అతనిపై నాకు జాలేసింది. అతనికింకా కొంతగొప్ప చదువునేర్పి ఒక ఉద్యోగమిస్తే బ్రతుకుతాడని నా ఉద్దేశ్యం అందుకే తీసుకొచ్చాను' అని అన్నాడు.

రాణి: (భర్తను చుఱచుఱ చూపులతో చూస్తూ) అహాఁ...మంచిదే...ఇల్లు ఒక ధర్మ సత్రమైంది. మీ సంపాదనంతా ఇందుకే!...ఇది సంసారమా! సన్యాసమా! అంటూ గబగబ లోనికి వెళ్ళింది.

రాజు: (ప్రసాదుతో)...ఇదిగో...ఇది నీ రూము... అంటు వెళ్ళిపోయాడు.

రాజు రాణిదగ్గరకివెళ్ళి ఏమిటి గోల! ఇప్పుడు నీకేం తక్కువైంది. ఎవరన్నా వింటే నవ్విపోతారు.

ప్రసదు తన రూములోకి ప్రవేశించి ఇదంతా విన్నాడు. ఈ ఇంట్లో రాణిగారిదే పెత్తనమనుకున్నాడు. 'రాజుగారు శాంతిమూర్తి మరియు హి ఇస్ లైక్ ఎ గాడ్' అని అనుకుంటాడు. కండ్లుమూసుకొని తల్లిని ప్రార్ధించాడు. 'అమ్మా! నా కీయింట్లో సరిగా మెదిలే శక్తిని ప్రసాదించు' ఇంతలో తల్లీ సీతమ్మ కండ్లలో ప్రత్యక్షమై కొడుకును దీవించి పోయింది.

రోజులు గడుస్తున్నవి. రాజుగారి దయతో ప్రసాదుకు ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ దొరికింది. ప్రసాదు రోజు 'రాజుగారిని' హృదయంలో పూజించుకొనుచుండెవాడు. కాలేజీలో చేరగానే ప్రసాదు ప్రతిజ్ఞ చేసుకున్నాడు. నేను కోర్సులో ఫస్టు క్లాస్ లో పాసయ్యి మనిషినైనా ననిపించుకుంటా మరియు నా తల్లి ఆత్మకు శాంతి కలిగిస్తా' నని ప్రతిజ్ఞ చేసుకున్నాడు.

ఈ పై ప్రతిజ్ఞప్రకారం కోర్సులోని నాలు సంవత్సరములు గడచినవి. తల్లి అప్పుడప్పుడు ప్రత్యక్షమై నాయనా! ధైర్యం దెచ్చుకో. ఓపికతో. ఉత్సాహముతో నుండుము. నీ వింకా 'మనిషివి' కాలేదు అని అంతరానమెంది. తల్లి మాటలతో, ధైర్యము పట్టుదలగ ఓపికను పెంపొందించుకున్న ప్రసాదు పట్టుదలతో చదువుచున్నాడు. సీతమ్మ అదృశ్యవాణి ఆత్మస్థైర్యం కలిగిస్తుంది.

ఆది ఫైనల్ యియర్. ప్రసాద్ ఇంట్లో రాత్రింబవళ్లు కష్టపడి చదువుతున్నాడు, పరీక్షలు సమీపించినవి.

ప్రసాదు మరింత పట్టుదలతో స్టడీ సాగిస్తున్నాడు. తెల్లవారితే పరీక్షలు ప్రారంభం. ఆరాత్రి తల్లి కలలో కన్పించి' నాయనా ప్రసాదు నీవు భయపడకు దేవుడు నీకు సహాయం జేస్తాడు పరీక్ష బాగా వ్రాయి, నీకు జయం గలుగుతుంది. నాకాత్మ శాంతి లభిస్తుంది' అని దీవించి అదృశ్యమైంది.

పరీక్షలు ముగిసినవి రిసల్ట్ రోజులు గూడా సమీపించినవి. అది ఒక రోజు ఉదయం 6-35 లకు ప్రసాదు ప్రిన్స్‌పాల్ గారు రాజుగారి గుమ్మంలో ఆపారు.

రాజుగారు ఎదురేగి విష్ చేశాడు. ఇద్దరూ డ్రాయింగ్ రూములో కూర్చున్నారు.

ప్రిన్సిపాల్: 'ఎ గుడ్ న్యూస్ రాజు. మిస్టర్ ప్రసాద్ స్టూడ్ ఫస్టు ఇన్ ఫస్టు'

రాజు: 'ఇజ్ ఇట్'

ప్రిన్సిపాల్: ఇదిగో ఇంటిమేషన్ కాగితము.

రాజు: థ్యాంక్ యు మిస్టర్ ధ్యాంక్ యు సార్. (అనిఆనందంతో ప్రసాదు-ప్రసాదు అని కేక వేశాడు)

ప్రసాదు: (రూంలోకి ప్రవేశించి) 'గుడ్ మార్నింగ్ సార్' అన్నాడు.

ప్రిన్సిపాల్: కంగ్రాచులేషన్స్ మిస్టర్ ప్రసాద్.

ప్రసాదు: థాంక్ యు అని ఇద్దరికి నమస్కరించి.

ఆనందముతో పరుగెత్తి రాణి పాదాలపై వ్రాలి 'అమ్మ! నేను ప్యాసయ్యాను...అది గూడ ఫస్టుక్లాస్‌లో మీదయవల్లనే నమ్మా...మీ దంపతులిద్దరు నాకు దేవతలమ్మా!' అని అన్నాడు

రాణి: మౌనంగా ఉంది.

ప్రసాదు వెంటనే రాజు, ప్రిన్సిపాల్ ఉన్న రూములో కొచ్చేసరికి...

ప్రిన్సిపాల్: (రాజుతో) 'మా కాలేజీ తరఫున ప్రసాదుకు రేపు సన్మానం జరిగి. మెడల్ ప్రెసెంట్ చేయాలనుకుంటున్నాము కాలేజీ పక్షమున అతనిని ఇంగ్లాండ్ పంపదలచుకున్నాము. మీరు సమ్మతిస్తే!'

ప్రసాద్: మీ సెలవైతే తప్పక వెళ్తాను.


రాజు: (సంతోషంతో) టుడే రీయలీ ఐ యాం వెరీ హాపీ గూడా!

ప్రిన్సిపాల్: రాజు! నేను వెళ్తాను మీరు తప్పక రేపు 5-30 గంటలకు మా కాలేజీ మీటింగుకు హాజరు కావాలి!

రాజు: తప్పకనండి...ఓ కె.

ప్రసాద్: ప్రిన్సిపాల్‌తో భై...భై...అన్నాడు.

ప్రసాదు తన రూములోనికి వెళ్ళి తల్లిని...దల్చుకొని కన్నులు మూసుకున్నాడు. తల్లి సీతమ్మ కనబడి 'నాయనా! నీవీనాటికి 'మనిషివైనావు' నీ ప్రతిజ్ఞ... సంకల్పం సిధించింది. నా ఆత్మ శాంతించింది...చిరంజీవివై కీర్తిగాంచుట కాభగవంతువి్న ప్రార్థించు తండ్రీ' అని దీవించి అంతర్ధానమైంది.


ఆంధ్రప్రదేశ్‌కి సోల్ ఏజెంట్లు : జి. ఏ. పరుశురామ్ & కంపెని.
11-4-658/2 లకడీకాపూల్, హైదరాబాద్-4. A.P